# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 139 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 09 జులై 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 139 09-07-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## భద్రాచలం ఆలయ ఈవోపై గ్రామస్తుల దాడి



భద్రాచలం జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భద్రాచలం ఆలయ ఈవో రమాదేవిపై పురుషోత్తపట్నం గ్రామస్థులు దాడికి పాల్పడ్డారు. ఆలయ భూముల ఆక్రమణలను అడ్డుకునేందుకు వెళ్లిన ఈవోపై దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఆలయ సిబ్బంది, పురుషోత్తమపట్నం గ్రామస్థులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.



# నేడు భారత్ బంద్..

### రోడ్డెక్కనున్న 25 కోట్ల మంది కార్మికులు

- నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాల పిలుపు
- పాల్గొననున్న 25 కోట్లకు పైగా కార్మికులు, ఉద్యోగులు
- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర నిరసన
- స్తంభించనున్న బ్యాంకింగ్, పోస్టల్, రవాణా, బొగ్గు గనుల సేవలు
- సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా, రైతు సంఘాల పూర్తి మద్దతు
- కొత్త లేబర్ కోడ్‌లు, ప్రైవేటీకరణపై కార్మిక సంఘాల అభ్యంతరం

న్యూఢిల్లీ జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పది కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి ఫోరం బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ 'భారత్ బంద్' లో సుమారు 25 కోట్ల మంది కార్మికులు, ఉద్యోగులు పాల్గొంటారని సంఘాల నేతలు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ విధానాలు కార్మిక, రైతు, దేశ వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ సమ్మె ప్రభావంతో బ్యాంకింగ్, బీమా, పోస్టల్, బొగ్గు గనులు, రవాణా వంటి కీలక ప్రభుత్వ రంగ సేవలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉందని హింద్ మజ్దూర్ సభ నేత హర్భజన్ సింగ్ సిద్ధూ తెలిపారు. దేశవ్యాప్తంగా వ్యవస్థీకృత, అసంఘటిత రంగాల్లోని

- తరువాయి 2లో..

## నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే..

# కృష్ణమ్మకు హారతి ఇచ్చా...

- సీఎం చంద్రబాబు
- నిండిన శ్రీశైలం రిజర్వాయర్
- నేడు శ్రీశైలంలో సీఎం చంద్రబాబు పర్యటన
- కృష్ణా జలాలకు హారతి ఇచ్చి గేట్లు ఎత్తిన వైనం
- నీటి వినియోగదారులతో సమావేశం


శ్రీశైలం,జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

"పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు.

**గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు**

భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుని





నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంపద... జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం



- తరువాయి 2లో..



## పాకిస్థాన్‌లో

# భారీ వరదలు..

### 72 మంది మృతి

- మృతుల్లో 28 మంది చిన్నారులు, 12 మంది మహిళలు
- దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఇళ్లు, పంటలు ధ్వంసం
- బలూచిస్థాన్‌లోనే 15,000 గృహాలకు తీవ్ర నష్టం

పాకిస్థాన్‌లో రుతుపవన వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వానలతో దేశంలోని పలు ప్రావిన్సులు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఈ ఆకస్మిక వరదల కారణంగా ఇప్పటివరకు 72 మంది ప్రాణాలు కోల్పోగా, 130 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో 28 మంది చిన్నారులు ఉండటం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. జూన్ 26 నుంచి

- తరువాయి 2లో..

# వ్యక్తిగత దూషణలు తగదు..

- ప్రసన్నకుమార్‌రెడ్డిపై పవన్ ఆగ్రహం
- క్రోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు
- తీవ్రంగా ఖండించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యాఖ్య
- వైసీపీ నేతలకు మహిళలను కించపరచడం అలవాటైపోయిందని విమర్శ
- ఇలాంటి వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని పవన్ పిలుపు



నెల్లూరు, జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం దారుణమని, ఇలాంటి చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంపై పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "మహిళలపై అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడటం వైసీపీ నేతలకు ఒక అలవాటుగా మారిపోయింది. ప్రశాంతిరెడ్డి

- తరువాయి 2లో..

# ఇది జంగిల్ రాజ్ కాదు...

- ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు
- తీవ్రంగా స్పందించిన మంత్రి నారా లోకేశ్
- మహిళల వ్యక్తిత్వాన్ని కించపరచడం దారుణమన్న లోకేశ్
- వైసీపీ నేతలు కూడా జగన్ దారిలోనే నడుస్తున్నారని వ్యాఖ్యలు
- మహిళల జోలికొస్తే సహించేది లేదని హెచ్చరిక

అమరావతి జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

టీడీపీ మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని, ఇది జగన్ రెడ్డి జంగిల్ రాజ్ కాదని.. మహిళలకు అండగా

- తరువాయి 2లో..



# విశాఖకు మరో భారీ ఐటీ సంస్థ..

### 10 వేల ఉద్యోగాలతో ఏఎన్ఎస్ఆర్ క్యాంపస్

- విశాఖలో ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు
- ఏపీ ప్రభుత్వంతో కీలక అవగాహన ఒప్పందం
- మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక క్యాంపస్ నిర్మాణం
- రాబోయే ఐదేళ్లలో 10,000 మందికిపైగా ఉద్యోగాలు
- విశాఖను జీసీసీ రాజధానిగా మారుస్తామన్న మంత్రి
- రాష్ట్రానికి టాప్-100 ఐటీ కంపెనీలను రప్పిస్తామని వెల్లడి

వివరాలు 2లో..



# వైఎస్సార్‌కి ఘన నివాళి

## తండ్రికి తనయ,తనయుడు ఘనంగా నివాళులు



ఇడుపులపాయ, జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఇడుపులపాయ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనూ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు.. ఇక, ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం తల్లి విజయమ్మను ప్రేమగా పలకరించారు జగన్.. ఈ సందర్భంగా జగన్ ను ఆశీర్వదించారు తల్లి విజయమ్మ. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో వైఎస్ కుటుంబ సభ్యులు.. ఉమ్మడి కడప జిల్లాలోని వైసీపీ నేతలు.. అభిమానులు ఇలా పెద్ద ఎత్తున తరలివచ్చారు..

**షర్మిల సైతం ..**

జగన్ అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత వైఎస్ షర్మిల కూడా ఇడుపులపాయ ఘాట్ కు చేరుకున్నారు . అనంతరం తండ్రి సమాధిపై పూల మాలలు ఉంచి నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం పేరుతో జనం గుండెల్లో చెరగని సంతకం చేసిన మహానేత వైయస్ఆర్. నా ప్రతి అడుగులో నాన్న గారే నాకు మార్గదర్శి. నాన్న గారే నాకు స్ఫూర్తి అని అన్నారు. మహానేత వైయస్ఆర్ గారి 76వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘన నివాళులు అర్పించానని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు సీఎంగా పని చేసిన ఆయన.. రాష్ట్రంలోనే కాదు దేశంలోను కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. సుపరిపాలన, సంక్షేమ పథకాలతో కోట్లాదిమంది గుండెలను తాకి.. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయంబర్స్

- తరువాయి 2లో..




## ఇంద్రకీలాద్రిపై శాకంబరీ

# ఉత్సవాలు ప్రారంభం..

విజయవాడ జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అన్ని యుగాల్లో వివిధ రూపాలలో భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదిస్తున్న శ్రీ కనకదుర్గమ్మ వారి మరో దివ్య స్వరూపం విలక్షణమైన విశేషమైన అలంకారం శాకంబరీ దేవి. పూర్వం దుర్గ మాసురుడు అనే రాక్షసుడు వేదమంత్రాలను అపహరించడంతో, భూలోకంలో వేద జ్ఞానం లేక అనావృష్టి ఏర్పడింది. చైత్ర వాల్సస్తులందరూ కనకదుర్గమ్మ వారి కోసం తపస్సు ఆచరించడంతో త్రయోదశి రోజున అనుగ్రహించిన చతుర్దశి రోజున కరుణాకటాక్షాలతో శాకాంబరీ దేవి అవతారంలో భూలోకానికి సంపూర్ణ ఆహార పదార్థాలు అందించినట్లు మన ఇతిహాసాలు చెబుతున్నాయి.





నాటినుండి కనకదుర్గమ్మ వారికి ఆషాడ శుద్ధ త్రయోదశి నుండి పౌర్ణమి వరకు మూడు రోజులు పాటు శాకాంబరీ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సకల భూలోకానికి అన్న పానీయాలు అందించడంతోపాటు, సకల జీవరాసులు సుఖ సంతోషాలతో ఉండే విధంగా ప్రకృతిని కాపాడుతూ వస్తున్న ఆ కనకదుర్గమ్మ శాకంబరీ దేవిగా దర్శనమిస్తోంది. విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

### మారనున్న మహారాష్ట్ర రాజకీయ చిత్రం

మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయా? దాదాపు 20 ఏళ్లపాటు తూర్పు పడమరలుగా ఉన్న థాకరే సోదరులు ఒకే వేదికను పంచుకోవడమే దీనికి సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ బ్రదర్స్ తిరిగి ఒక్కటి కావడంపై ఇప్పుడు మహారాష్ట్రలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. జాతీయ విద్యా విధానం కింద త్రిభాషా సూత్రం అమలులో భాగంగా మహారాష్ట్రలో హిందీని తప్పనిసరి చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 5న విపక్షాలు ఆందోళనకు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమానికి శివసేన ఉద్ధవ్ థాక్రే వర్గం (యుబిటి), రాజ్‌థాక్రే నేతృత్వంలోని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) మద్దతు ప్రకటించాయి. మొదట ఈ రెండు పార్టీలు వేర్వేరుగా నిరసనలు చేపట్టనున్నట్లు ప్రకటించాయి. ఆ తర్వాత ఇద్దరు నేతలు మరాఠీల ప్రయోజనాల కోసం వేర్వేరు నిరసనలు నిర్వహించడం సముచితంకాదని గ్రహించి నిరసన ప్రదర్శనలు సంయుక్తంగా నిర్వహించాలని నిర్ణయించారు.

రాజకీయ వైరుద్ధాల కారణంగా రెండు దశాబ్దాలుగా దూరమైన థాకరే వారసులు ఇప్పుడు ఒకే వేదికను పంచుకోవడమే కాకుండా ఇకపై కూడా కలిసి ఉంటామని ప్రకటించడం ఇప్పుడు మరాఠా రాజకీయాలలో పెను సంచలనంగా మారింది. శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాక్రే సోదరుడు శ్రీకాంత్ థాక్రే కుమారుడే రాజ్‌థాక్రే. శ్రీకాంత్ థాక్రే రాజకీయాల్లో క్రియాశీలకంగా లేనప్పటికీ బాల్ థాక్రే వారపత్రిక 'మార్మిక్'లో రాజ్‌థాక్రే కార్టూనిస్టుగా పని చేశారు. అక్కడే ఆయన రాజకీయ ప్రస్థానానికి బీజంపడింది. 90వ దశకంలో శివసేనలో రాజ్‌థాక్రేకు మంచిపేరు ఉండేది. బాల్ థాక్రే అభిమానులు కూడా రాజ్‌నే రాజకీయ వారసుడిగా భావించే వారు. కానీ 2003లో బాల్ థాక్రే తన కుమారుడు ఉద్ధవ్ థాక్రేను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. దీంతో రాజ్ అసంతృప్తికి గురయ్యారు. తనదనంతర పరిణామాలతో 2006లో శివసేనను వదిలిపెట్టి మహారాష్ట్ర నవ నిర్మాణ సేన అనే కొత్త పార్టీని ఏర్పాటు చేశారు.

అప్పటినుంచి ఈ సోదరుల మధ్య తీవ్ర విభేదాలు కొనసాగాయి. ఇరువురు నేతలు ఏ వేదికపైనా కలిసి కనిపించలేదు కూడా. దాదాపు 20 సంవత్సరాల తర్వాత ఇప్పుడు వీరిద్దరూ ఒకే సమస్యపై రాజకీయ వేదికను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఒకప్పుడు మహారాష్ట్రలో తిరుగులేని శక్తిగా ఉండిన శివసేన బాల్ థాక్రే మరణానంతరం కూడా భారతీయ జనతా పార్టీతో రాజకీయ బంధాన్ని కొనసాగించింది. అయితే రానురాను రెండు పార్టీల మధ్య విభేదాలు పొడసూపడంతో వాటి దారులు వేరయ్యాయి. ఈలోగా ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో మెజారిటీ శివసేన ఎంఎల్ఎలు తిరుగుబాటు చేసి బిజెపితో చేతులు కలపడం, ప్రభుత్వంలో భాగస్వాములు కూడా కావడంతో శివసేన రాజకీయంగా బలహీనపడింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపితో కలిసి మహా ఘట్‌బంధన్‌గా ఏర్పడి పోటీ చేసినప్పటికీ అధికారం దక్కకపోగా ఊహించని రీతిలో ఘోర పరాజయం ఎదురైంది.

మరో వైపు న్యాయస్థానాల్లో సైతం పార్టీ గుర్తు విషయంలో చుక్కెదురయింది ఈ పరిస్థితుల్లో థాక్రే సోదరులిద్దరూ ఒకటి కావడంతో మహారాష్ట్ర రాజకీయాలు పూర్తిగా మారిపోయే సంకేతాలు కనిపిస్తున్నాయి. పట్టణ ప్రాంత ఓటర్లలో ఇప్పటికీ శివసేన ప్రభావం బాగానే ఉంది. దీంతో ఈ వర్గం ఓటర్లు తమకు దూరమవుతారేమోనన్న భయం బిజెపి నేతల్లో కనిపిస్తోంది. అదే జరిగితే రాబోయే అసెంబ్లీ ఎన్నికలతోపాటు పార్లమెంటు ఎన్నికల్లోను దాని ప్రభావం పార్టీపై ఉంటుందేమోనని కమలనాథుల్లో ఆందోళన మొదలైంది. థాక్రే సోదరులు ఒక్కటి కావడం అందరికన్నా ఎక్కువగా బిజెపి పంచన చేరి కొంతకాలం ముఖ్యమంత్రి పదవిని కూడా అనుభవించిన ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. శివసేనలో తిరుగుబాటు కారణంగా తనపై పడిన నమ్మకద్రోహి ముద్రను తొలగించుకోవడానికి ఆయన శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు థాక్రే సోదరుల కలయికతో ఆ అపప్రథ మరింతగా బలపడే అవకాశం ఉంది.

అంతేకాకుండా త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు ముందు సంభవించిన ఈ పరిణామంతో పట్టణ ఓటర్లు ముఖ్యంగా బృహన్ ముంబై కార్పొరేషన్‌లో పట్టు కోల్పోకుండా చూసుకోవడం ఆయన ముందున్న పెను సవాలని విశ్లేషకులు అంటున్నారు. బిజెపి నేతల్లో చాలామంది ఇప్పటికీ ఆయనను దీర్ఘకాలిక భాగస్వామికన్నా కూడా తాత్కాలిక మిత్రుడిగానే చూస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి తాజా పరిణామాలు మరిన్ని చిక్కులను తెచ్చిపెట్టనుంది. తన ఓటు బ్యాంక్ అయిన ముస్లింలను బద్ధ శత్రువులుగా చూసే, వీధి పోరాటాలకు దిగే రాజ్‌థాకరేతో ఉద్ధవ్ చేతులు కలిపితే ఆ పార్టీతో బంధాన్ని ఎలా కొనసాగించాలన్న డైలమా కాంగ్రెస్‌లో ఉంది. అయితే రాబోయే రోజుల్లో థాక్రే సోదరులు ఏ విధంగా కలిసి పని చేస్తారనే దానిపైనే రాష్ట్రంలో రాజకీయ చిత్రం ఆధారపడి ఉందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

# విశాఖకు మరో భారీ ఐటీ సంస్థ..

## 10 వేల ఉద్యోగాలతో ఏఎన్ఎస్ఆర్ క్యాంపస్



**అమరావతి జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధికి ఊతమిస్తూ, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటులో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఏఎన్ఎస్ఆర్ (ఏఎన్ఎస్ఆర్) సంస్థ విశాఖపట్నంలో భారీ క్యాంపస్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా రానున్న ఐదేళ్లలో 10,000 మందికి పైగా నాణ్యమైన ఉద్యోగాలు లభించనున్నాయి.మంగళవారం రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏఎన్ఎస్ఆర్ సంస్థ సీఈఓ లలిత్ అహూజా మాట్లాడుతూ, "ప్రపంచ స్థాయి ప్రతిభ, బలమైన మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం వంటివి విశాఖలో మేళవించి ఉన్నాయి. ఇవి అద్భుతాలు సృష్టించేందుకు దోహదపడతాయి. మా ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక సంస్థలకు విశాఖను ఒక ప్రధాన గమ్యస్థానంగా మారుస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిభావంతులను ప్రపంచ స్థాయి కంపెనీలతో అనుసంధానించడంలో తమ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.

**విశాఖను జీసీసీ రాజధానిగా మారుస్తాం: మంత్రి లోకేశ్**

ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. "రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్నది మా లక్ష్యం. ఇందులో కేవలం ఐటీ, జీసీసీ రంగాల్లోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. ఈ ఉద్యమాన్ని విశాఖ నుంచే ప్రారంభించాం" అని అన్నారు. వ్యాపారానికి అనుకూలమైన బెంగళూరు, ఆహ్లాదకరమైన జీవనశైలికి ప్రసిద్ధి చెందిన గోవా నగరాల మేలు కలయికగా విశాఖను తీర్చిదిద్దాలన్నది తమ విధానమని లోకేశ్ వివరించారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి వ్యూహంలో జీసీసీల పాత్ర అత్యంత కీలకమని, అందుకే వాటిని వ్యూహాత్మక హబ్‌లుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. "ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలకు ఎకరా 99 పైసలకే భూములు కేటాయించాం. దీని ద్వారా మా 5 లక్షల ఉద్యోగాల లక్ష్యంలో ఇప్పటికే 12 శాతం నెరవేరింది. త్వరలోనే దేశంలోని టాప్-100 ఐటీ కంపెనీలను ఏపీకి రప్పించాలన్నదే మా సంకల్పం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అమెరికా వెలుపల గూగుల్ సంస్థ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను విశాఖలో నిర్మిస్తోందని, దేశంలోనే అతిపెద్ద డేటా సిటీని కూడా ఇక్కడ అభివృద్ధి చేస్తున్నామని గుర్తుచేశారు. కేవలం ప్రోత్సాహకాలే కాకుండా, జీసీసీల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను మార్చి, క్లౌడ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి కోర్సుల్లో నైపుణ్యాలను పెంచేందుకు పలు కంపెనీలతో కలిసి పనిచేస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో విశాఖకు ప్రపంచ స్థాయి కనెక్టివిటీ పెరుగుతుందని, ఈ నగరాన్ని ప్రపంచ జీసీసీ నూతన రాజధానిగా మార్చేందుకు చేస్తున్న తమ కృషిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భారత్ బంద్..

కార్మికులు ఈ నిరసనలో పాల్గొనేలా నెలల తరబడి సన్నాహాలు చేసినట్టు కార్మిక సంఘాల నేతలు వివరించారు. 25 కోట్లకు పైగా కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) నేత అమర్జీత్ కౌర్ స్పష్టం చేశారు. గతేడాది కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియాకు సమర్పించిన 17 డిమాండ్ల పత్రాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని సంఘాలు ఆరోపిస్తున్నాయి. గడిచిన పదేళ్లుగా కనీసం వార్షిక కార్మిక సదస్సును కూడా నిర్వహించకపోవడం కార్మికుల పట్ల ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిదర్శనమని విమర్శించాయి. పార్లమెంటు ఆమోదించిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను కాలరాసేలా ఉన్నాయని, సామూహిక బేరసారాలను దెబ్బతీసి, యూనియన్ల కార్యకలాపాలను అణచివేసేలా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సంఘాలు తెలిపాయి. కార్మికుల సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక పూర్తి మద్దతు ప్రకటించాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాయి.

# నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే.. కృష్ణమ్మకు హారతి ఇచ్చా..



పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళు తున్నాం.

**రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి**

నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది.

**పోలవరం వల్లే సీమకు నీళ్లు**

2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా...గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీలు వాడి...ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం...ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీలు ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీలు తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం...ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు... అని సీఎం చంద్రబాబు వివరించారు.

# పాకిస్థాన్‌లో భారీ వరదలు.. 72 మంది మృతి

జులై 6 మధ్య కురిసిన భారీ వర్షాలకు పంజాబ్, బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తున్‌ఖ్వా, సింధ్ ప్రావిన్సులు అతలాకుతలమయ్యాయి. ఈ విపత్తు వల్ల వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని, ముఖ్యంగా బలూచిస్థాన్ ప్రాంతంలోనే సుమారు 15,000 గృహాలు దెబ్బతిన్నాయని జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్డీఎంఏ) అధికారులు తెలిపారు. వరదల వల్ల వ్యవసాయ భూములు నీట మునిగి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రోడ్లు, వంతెనలు, పాఠశాలలు కొట్టుకుపోయి జనజీవనం స్తంభించింది. మరోవైపు, పంజాబ్ ప్రావిన్స్‌లో సట్లెజ్ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నదీ పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు గ్రామాల నుంచి దాదాపు లక్ష మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు ముమ్మరం చేశాయి.

# వ్యక్తిగత దూషణలు తగదు..

వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమైనవి" అని ఆయన పేర్కొన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని జనసేనాని స్పష్టం చేశారు. గతంలో శాసనసభలోనూ వైసీపీ నేతలు ఇలాగే ప్రవర్తించారని, అందుకే ప్రజలు ఎన్నికల్లో వారికి సరైన బుద్ధి చెప్పారని పవన్ గుర్తుచేశారు. మహిళలను కించపరిచే ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు అందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి రాజకీయాలను రాష్ట్రంలోని మహిళా సమాజం మరోసారి తిప్పికొడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

# ఇది జంగిల్ రాజ్ కాదు...

నిలిచే ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "వైసీపీ నాయకులకు మహిళలంటే ఇంత ద్వేషభావమా? పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదు, కనీస ఇంగితజ్ఞానం కూడా ఉండాలి" అని లోకేశ్ చురకలంటించారు. ఒక మహిళా ఎమ్మెల్యేపై బహిరంగంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం నేరమని, దారుణమని ఆయన పేర్కొన్నారు. వారి అధినేత జగన్ రెడ్డిని వైసీపీ నేతలు ఆదర్శంగా తీసుకున్నట్లున్నారని లోకేశ్ విమర్శించారు. కన్నతల్లిని, చెల్లిని బయటకు పంపిన నాయకుడి దారిలోనే వారు నడుస్తున్నారని ఆరోపించారు. ఆడవారిపై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోవడానికి ఇది పాత ప్రభుత్వం కాదని, మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యల వీడియోను కూడా పంచుకున్నారు.

# వైఎస్సార్‌కి ఘన నివాళి

మెంట్, జలయజ్ఞం లాంటి పథకాలుతో పాలనలో వైయస్ఆర్ మార్క్ చూపించారని తెలిపారు. కాగా, వైయస్ఆర్ మరణానంతరం హైదరాబాద్ లో ఒక మెమోరియల్ ఏర్పాటు కలగానే మిగిలిపోయిందని, . తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ నాయకత్వంలో వైయస్ఆర్ మెమోరియల్ ఏర్పాటుకు రేవంతన్న సానుకూలంగా స్పందించాలని కోరారు..

**ఆందోళన వద్దు.. అండగా ఉంటాం 8ా**

కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు వైఎస్ జగన్ ని ఇడుపులపాయ ఘాట్ వద్ద నేడు కలిశారు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకపోవడం, ఎడిసెట్ విడుదలపై వారం రోజులుగా స్టూడెంట్స్ ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇడుపులపాయలో వైఎస్ జగన్ను వాళ్లు కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. సమస్య పరిష్కారానికి తాను కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. "విద్యార్థులకు మంచి యూనివర్సిటీ కడితే ఈ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. వైఎస్సార్సీపీ విద్యార్థులకు అన్ని విధాల అండగా ఉంటుంది. వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఈ సమయంలో వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాల నేతలు విద్యార్థుల వెంట ఉన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శాకంబరీ ఉత్సవాలు ప్రారంభం..

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో విశ్వావసు నామ సంవత్సర శాకాంబరీ ఉత్సవాలు అత్యంత వైభవంగా మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. అమ్మవారి ప్రధానాలయంతో పాటు ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలు ఇంద్రకీలాద్రి అన్ని ప్రాంతాలలో కూరగాయలు ఆకుకూరలు పండ్లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మొదటిరోజు అలంకరణ కదంబ ప్రసాదం వంటి వాటికోసం 50 టన్నుల కూరగాయలు వినియోగించడంతో ఇంద్రకీలాద్రి మొత్తం హరిత వర్ణంలో శోభిల్లుతున్నది. శాకాంబరీ ఉత్సవాల కోసం ఉమ్మడి గోదావరి కృష్ణ గుంటూరు జిల్లాల నుండి రైతులు వ్యాపారస్తులు దాతలు పెద్ద ఎత్తున కూరగాయలు పండ్లను విరాళంగా అందజేశారు.

**పూజలు చేసి ప్రారంభించిన ఈవోశ్రీ**

%కనకదుర్గమ్మ ఆలయంలో శాకంబరీ ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు మంగళవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ కలెక్టర్ శీనా నాయక్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ రిత్విక్ వరుణ పుణ్యాహ వాచనంతోపాటు అఖండ దీపారాధన అంకురార్పణ కార్యక్రమాలు వంటివి కొనసాగాయి. వీటితోపాటు కనకదుర్గమ్మ వారికి ప్రత్యేక కుంకుమ పూజలు, హోమాలు విశేష పూజలను నిర్వహించారు. మహా మండపం ఆరవ అంతస్తులో ఉత్సవమూర్తి విగ్రహానికి కూరగాయలతో సుందరంగా అలంకరించారు. అలాగే 7వ అంతస్తు మహాగోపురం ఎదురుగా ఉన్న అమ్మవారి విగ్రహాన్ని కూడా అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ ఉత్సవాలకు సంబంధించి కూరగాయల సేకరణ, అలంకరణతో పాటు కొన్ని కార్యక్రమాల కోసం అధికారుల సిబ్బంది గడిచిన 10 రోజుల నుండి శ్రమిస్తూ వచ్చారు. వీరికి సేవాదళ్ కార్యకర్తలు కూడా తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు.

**కదంబ ప్రసాదం పంపిణీ..**

శాకంబరీ ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైనది శాకాంబరి అమ్మవారి కదంబ ప్రసాదం. కనకదుర్గమ్మకు అత్యంత ఇష్టమైన ఈ అలంకరణలో భాగంగా అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో పాటు, పండ్లతో అలంకరిస్తారు. వీటితో తయారు చేస్తున్న కదంబ ప్రసాదం భక్తులు ఎంతో ఇష్టపూర్వకంగా స్వీకరిస్తుంటారు. మూడు రోజులపాటు జరిగే ఈ శాకంబరీ ఉత్సవాలలో భాగంగా మంగళవారం నుండి భక్తులకు కదంబ ప్రసాదాన్ని ఉచితంగా అందజేస్తున్నారు. పంపిణీ వితరణ కార్యక్రమాన్ని కార్యనిర్వహణ అధికారి డిప్యూటీ కలెక్టర్ శీనా నాయక్ మంగళవారం స్వయంగా ప్రారంభించారు. పరమ పవిత్రమైన అమ్మవారి కదంబ ప్రసాదాన్ని భక్తులు ఎంతో ఇష్టపూర్వకంగా తృప్తిగా స్వీకరిస్తున్నారు.

**భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ..**

ఇటు ఆషాడ సారె మహోత్సవాలతో పాటు శాకంబరీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైన నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా అధికారుల విస్తృత ఏర్పాట్లు చేశారు. మంగళవారం నుండి విఐపి బ్రేక్ దర్శనాల్లో మార్పులు చేసిన అధికారులు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దర్శనాలను రద్దు చేశారు. అలాగే భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో అంతరాలయ దర్శనాన్ని నిలుపుదల చేయడంతో పాటు 500 రూపాయల టికెట్ల జారీని కూడా నిలుపుదల చేయనున్నారు. భక్తులందరికీ బంగారు వాకిలి ద్వారా శాకాంబరీ దేవి అవతారంలో ఉన్న కనకదుర్గమ్మ వారి దర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శీఘ్ర దర్శనం జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయడంతో పాటు, అన్ని ప్రాంతాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా అధికారులను సైతం నియమించారు.








## సుపరిపాలన, తొలి అడుగు ప్రారంభం

**ఉప్పలగుప్తం జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఉప్పలగుప్తం మండలం, కిత్తన చెరువు గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు. ఈ కార్యక్రమంలో మాజీ zptc దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ zptc అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు అరిగేలా నానాజీ, ఆకేటి పెద్ద, రవణం మధు, గుత్తుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పండు వెంకటేశ్వరావు,గ్రామ కమిటీ అధ్యక్షులు పొత్తుల రవిప్రకాష్, పెయ్యల దుర్గారావు, నీటిసంఘం అధ్యక్షులు బండారు వెంకన్న బాబు, ఉప సర్పంచ్ గౌరి శ్రీనివాస్, యల్లమెల్లి శ్రీను, కుంచె అర్జునరావు, పోతుల రాంబాబు, చిల్లా మోహనరావు, కృపానందం, పులపర్తి వెంకటేశ్వరరావు, తిరుకోటి అబ్బులు తదితరులు ఉన్నారు


### పేదలకు మరింత సంక్షేమం అందించేందుకే
## 'సుపరిపాలన తొలి అడుగు'



**అమలాపురం జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం పట్టణం 30 వ వార్డు రావులచేరువులో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, DCMS చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు,జిల్లా తెలుగు మహిళా అధ్యక్ష్యురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి , రాష్ట్ర వాణిజ్య విభాగం కర్రీ రామస్వామి, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్ష్యులు తిక్కిరెడ్డి నేతాజీ, గోవ్వలా నాగార్జున, మక్కిరెడ్డి పూర్ణిమ, వాసంశెట్టి చిన్నబాబు, పాటి ప్రభాకరరావు, దున్నబోయిన రమణ, నల్లా మల్లిబాబు టిడిపి నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు











# జులై 9,10 తేదీల్లో సమాచార సేకరణ



**అమలాపురం జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మన ప్రియతమ ముఖ్యమంత్రి వారి మానస పుత్రిక స్వర్ణఆంధ్ర లోని P4 కోసం ఇప్పటికే మన అమలాపురం నియోజకవర్గం లో 11 వేల(నిరుపేద) కుటుంబాలను గుర్తించ్చాము.వీరికి ప్రభుత్వం బంగారు కుటుంబాలు అని నామకరణం చేసింది. ఈ బంగారు కుటుంబాలను ఉన్నతమైన సేవా భావం కలిగి బంగారు కుటుంబాలకు వున్న ఆర్ధిక లేదావిద్య, వైద్యం, సామాజిక అవసరాలు తీర్చు మనసున్న వ్యక్తులను, సంస్థలు (మార్గదర్శిలు) గుర్తించే పనిలోభాగంగా జూలై 9, 10 (బుధవారం, గురువారం) తేదీలలో గ్రామ పంచాయితీ, సచివాలయ సిబ్బంది గ్రామాలలో సమాచార సేకరణ కోసం పర్యటించనున్నారు. ప్రభుత్వ మరియు గౌరావ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారి సూచనల మేరకు ఈ సర్వే జరుగుతుంది. కావున గ్రామ, పార్టీ కమిటీల సభ్యులు, ఔత్సాహికులు అందరూ ఈ సర్వే లో పూర్తి స్థాయిలో పాల్గొని గౌరవ ముఖ్యమంత్రి వారి ఆలోచనలు మన నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో విజయవంతం అవ్వడానికి పూర్తి సహకారం అందివ్వాలని మీ అందరినీ కోరడమైనది.

### వైసీపీ నేతలు తీరు మార్చుకోకపోతే
# కఠిన చర్యలు తప్పవు

**మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ వ్యాఖ్యలపై మంత్రి కందుల దుర్గేష్ ఆగ్రహం**

**కోవూరు ఎమ్మెల్యే, మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై నల్లపురెడ్డి వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని ఫైర్**

**ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి మారలేదని మండిపాటు**

**నల్లపురెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి దుర్గేష్ ప్రకటన**

**ఆయనపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక..వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**విజయవాడ జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



విజయవాడ: కోవూరు ఎమ్మెల్యే, మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని, ఆయన వెంటనే క్షమాపణలు చెప్పకపోతే కఠిన చర్యలు తప్పవని మంత్రి కందుల దుర్గేష్ ఫైర్ అయ్యారు.ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి మారలేదని మండిపడ్డారు. మహిళా లోకాన్ని అగౌరవపరిచేలా చేసిన నల్లపురెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలను అగౌరవపర్చడం సరికాదన్నారు. రాజకీయ విమర్శలు దాటి వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి కించపరిచేలా మాట్లాడటం హేయమైన చర్య అన్నారు. స్త్రీలను విమర్శించడం వైసీపీ నేతలకు పరిపాటిగా మారిందన్నారు. వైసీపీ నేతలకు మహిళలంటే ఎందుకంత ద్వేషమని నిలదీశారు.యావత్ మహిళా లోకాన్ని కించపరిచి సభ్య సమాజాన్ని ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. మహిళలను కించపరుస్తుంటే వైసీపీ అధినాయకుడు జగన్ ఏం చేస్తున్నారు. ఆయన మౌనంగా ఉంటే సరిపోతుందా, ఖండించి చర్యలు తీసుకునే బాధ్యత లేదా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం మహిళా లోకానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు

## పండ్లతోటల పెంపక పథకాన్ని ప్రారంభించి జిల్లా కలెక్టర్



**భీమవరం జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సన్న, చిన్నకారు రైతుల ఆర్థిక అభివృద్ధికి రైతుల పొలాల్లో పండ్లతోటల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. మంగళవారం పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామ పంచాయతీలో కలిదిండి సూర్యనారాయణ రాజు వ్యవసాయ క్షేత్రంలో జిల్లా కలెక్టర్ నాగరాణి కొబ్బరి మొక్కలను నాటి పథకాన్ని ప్రారంభించారు. సన్న, చిన్నకారు రైతులు ఆదాయ ఆర్జనతో పాటు, ఉపాధి కూలీలకు నిరంతరం పని కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 25 సెంట్లు నుండి ఐదు ఎకరాల భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు ఈ పథకానికి అర్హులని, మూడు ఏళ్లపాటు తోటల పెంపకంను జిల్లా నీటి యాజమాన్య సంస్థ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అంతర పంటలు వేసుకుంటే మరింత ఆదాయాన్ని అర్జించడానికి తోడ్పడుతుందన్నారు. మామిడి, నిమ్మ, జామ, తైవాన్ జామ, సపోటా, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, డ్రాగన్, ఆయిల్ ఫామ్, కోకో, గులాబీ, మల్లె, మునగ పంటల పెంపకానికి ఆసక్తి కలిగిన రైతుల వ్యవసాయ క్షేత్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలను నాటి మూడు సంవత్సరాల పాటు పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని సన్న, చిన్న కారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డా కే సిహెచ్ అప్పారావు, ఏపీడి పి సుజాత, గ్రామ సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు, తహసిల్దార్ ఎన్ విజయలక్ష్మి, ఎంపీడీవో రెడ్డియ్య, హౌసింగ్ ఏఇ వెంకటేశ్వరరావు, డ్వామా సిబ్బంది, గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



**అల్లవరం జులై 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

**అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టు ఉద్యాన పంటల పండ్ల మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు**






తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
బుధవారం 09 జులై 2025

# సుపరిపాలన తొలి అడుగులో.. ఇంటింటికీ టిడిపి కార్యక్రమం





**అల్లవరం జులై 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):** సుపరిపాలన తొలి అడుగులో....ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా.. అల్లవరం మండలం, కొమరగిరిపట్నంలో పర్యటించి, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, మాజీ %ఓజ్ు% శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, సురేష్ రాజు, గోల్డ్ శ్రీను, పరసా కిరణ్,గోపిరాజు దాట్ల, పచ్చిమాల ఏడుకొండలుమరియు తదితరులు పాల్గొన్నారు





## సుపరిపాలన తొలిఅడుగులో ఎమ్మెల్యే మిరియాల శిరీష



**చింతూరు, జులై 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా పూర్తి చేసుకున్న సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ చింతూరులో ఎస్టి కాలనీలో పర్యటించారు. డోర్ టు డోర్ భాగంగా ఎస్టీ కాలనీలో కొలువు అయిన ముత్యాలమ్మ గుడి వద్ద సాంప్రదాయంగా కొబ్బరికాయ కొట్టి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. దానిలో భాగంగా ఎస్టీ కాలనీలో బీసీ కాలనీలో రోడ్లు బాగాలేదని ప్రజలు తెలిపారు. పోలవరం నిర్వాసితులు సమస్యలు తెలపగా సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తానే హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెలకు 4000 పెన్షన్ వస్తుందో లేదో పెన్షన్ దారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు అతి త్వరలో రైతు భరోసా గా రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంత మంది ఉంటే ఎంతమందికి 13 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందని జమ కాని వారు సచివాలయంలో ఫిర్యాదు చేసిన వారందరికీ పదో తేదీ నుంచి తల్లి ఎకౌంట్లో జమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇల్ల చిన్నారెడ్డి, జమాల్ ఖాన్, జహంగీర్ ఆసిఫ్, శీలం తమయ్య, సురేష్ చౌదరి నరసింహారావు, కట్ట శంకర్, శ్రీరామ్ రెడ్డి, బాలకృష్ణ, సత్యవత, అచ్చుమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జయంతి వేడుకలు



**కుందుర్పి, జులై 8(తెలుగురాష్ట్రం విలేకరి):** కుందుర్పిలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు కుందుర్పి మండల కన్వీనర్ బొజ్జ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఈరన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందని ఆరోగ్య శ్రీ , ఫీజు రియంబర్స్మెంట్, ఇందిరమ్మ ఇల్లు, రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఉపాధి హామీ తదితర సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజాదారణ చూరగొన్న సీఎంగా వైయస్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. బి బ్లాక్ అధ్యక్షుడు తిప్పేస్వామి, కంబదూరు, సెట్టూరు, మండలాల కన్వీనర్లు మధు, మల్లయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గ బీసీ సెల్ చైర్మన్ ఓబుగానపల ముత్యాలప్ప, ఎస్సీ సెల్ చైర్మన్ తిమ్మాపురం రాజన్న, కుందుర్పి మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, బిసి, ఎస్సీ సెల్ నాయకులు రామన్న, బొట్టు అంజన్నప్ప, రైతు కిసాన్ సెల్ నాయకులు చిక్కన్న, కంబదూరు మండల కార్యదర్శి సత్తి, ఎస్సీ సెల్ నారాయణ, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే పేదలకు సంక్షేమం

**అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు.**





**అమలాపురం జులై 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):** సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా అమలాపురం మండలం, తాండవపల్లి గ్రామంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, రాష్ట్ర సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, అమలాపురం మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాజీ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ, గ్రామ కమిటీ నంద్యాల దొరబాబు, ఏరుబండి వెంకటేశ్వరరావు , పెచ్చెట్టి విజయలక్ష్మి, పార్లమెంటు అధికార ప్రతినిధి కైరాం రాము, పరమట శరత్ బాబు, నడింపల్లి ఉదయబాబు, మాడా మాధవి, గుత్తుల సాయిబాబు, కైరాం సత్తిబాబు, రంకిరెడ్డి శ్రీను, పొలమూరి శ్రీను మరియు తదితరులు




## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**-బీజేపీ నాయకురాలు కంభంపాటి మాధవి**



**విజయవాడ, జూలై 8 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పివిఎస్ మాధవ్ ప్రమాణస్వీకారం సందర్బంగా బుధవారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో జరిగే ప్రమాణస్వీకరోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చెయ్యాలని బీజేపీ నాయకురాలు కంభంపాటి మాధవి పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ పార్టీని నూతన అధ్యక్షులు మాధవ్ మరింత బలోపేతం చేస్తారని ఆమె అన్నారు.

## అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అర్ధ నగ్న ప్రదర్శన



**ముమ్మిడివరం, జులై 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీల ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సంఘ అధ్యక్షులు పెట్టా శివ ప్రసాద్ అధ్యక్షతన ముమ్మిడివరం నగర పంచాయతి కార్యాలయం వద్ద మంగళవారం ఇంజనీరింగ్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. గత సమ్మెకాలపు ఒప్పందాల ప్రకారం జి. ఒ. నెం.36 ననుసరించి జీతాలు పెంచాలని, ప్రభుత్వంతో ఇప్పటికే రెండు దఫాలు చర్చలు జరిగినప్పటికి న్యాయం జరగలేదని, ప్రభుత్వం స్పందించకపోతే 13 వ తేది నుండి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. లేబర్ కోడ్లు రద్దు చేయాలని, లేబర్ చట్టాలను మార్చవద్దని 9వ తేది జరుగుతున్న "దేశ వ్యాప్త సమ్మె" లో అన్ని కార్మిక సంఘాల వారు పాల్గొని సమ్మె విజయవంతం చేయాలని వారు కోరారు. తమ న్యాయమైన కోర్కెలు .ఇంజనీరింగ్ కార్మికులకు జి.ఒ. నెం.36 ప్రకారం జీతాలు పెంచాలి, లేబర్ కోడ్లు రద్దు చేయాలని ,గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలుకు జి.ఓ.లు ఇవ్వాలి. తల్లికి వందనం పథకంతో సహా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలి, రిటైర్మెంట్ వయసు పెంచాలి. అని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎం.శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వర్లు, జి.రమేష్, వై.రమణ, కె.శరత్, జి.చందు, కె.ఈశ్వర్ నాద్, జి.ప్రదీప్, దొంగ ప్రసాద్, ఎస్.రామరాజు, కె.శ్రీనివాసరావు, వి.ప్రసాద్, సి.హెచ్.వెంకటేశ్వర రావు, కాకి రాంబాబు, ప్రసాద్, ఎన్.అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## గుట్కాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

**-సిఐ బాల సురేష్ బాబు**



**పోలవరం, జూలై 8(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పోలవరం సిఐ బాల సురేష్ బాబు హెచ్చరించారు. మంగళవారం పోలవరం మెయిన్ బజార్లో ఉన్న పాన్ షాపులను తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మానవాళి ఆరోగ్యాన్ని పాడు చేసే ఖైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మకాలు, రవాణా, విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మెయిన్ రోడ్డులో, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల వద్ద అన్ని షాపులను ఆయన తనిఖీలు నిర్వహించారు.

## పేదలపాలిట పెన్నిధి వైఎస్ఆర్



**రాజవొమ్మంగి, జూలై 8 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఆయన విగ్రహానికి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోగులకు గర్భిణులకు పళ్ళు పాలు రొట్టెను పంపిణీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ పేదల పెన్నిధి సంక్షేమ సారధి మన వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ 108, ఆరోగ్యశ్రీ పథకాలు రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కొంగర మురళీకృష్ణ, నాగులపల్లి కొసరాజు, బొడ్డు వెంకటరమణ, నియోజకవర్గ అధ్యక్షులు ఆధ్యా రమేష్, మండల నాయకులు పాల్గొన్నారు

## అద్వాన్నంగా మారిన పోలవరం బస్టాండు



**పోలవరం, జులై 8 (తెలుగు రాష్ట్రం విలేకరి):** నిర్వహణ లేక బురద గోతులతో అద్వాన్నంగా మారిందనీ ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్న వైనం. ఆర్టీసీ సిబ్బంది సైతం బస్ కాంప్లెక్స్‌లోకి వెళ్ళడానికి సుముకుత చూపడం లేదు. రోడ్లపై సెంటర్లో బస్ షెల్టర్లో వేచి చూసి ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. బస్ కాంప్లెక్స్‌లో వేచి ఉండే కుర్చీలు, సరైన విద్యుత్ దీపాలు లేక, బస్ కాంప్లెక్స్ ఆవరణలో గోతులతో బురదలతో పారిశుద్ధ్యం లేక పోవడం వలన, మరుగుదొడ్లలో పారిశుద్ధ్యం, నీటి సదుపాయం, మంచినీటి సౌకర్యం లేక ప్రయాణీకులు తరచూ ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ వర్షాకాలంలో బస్సులు కూడా నిలపడానికి గానీ బస్సులు ఎక్కడానికి గానీ బస్ కాంప్లెక్స్ ఆవరణ అనువుగా లేక పోవడం వలన ప్రయాణీకులు బస్ కాంప్లెక్స్కి వెళ్ళడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆర్టీసి అధికారులు స్పందించి బస్ కాంప్లెక్స్‌ మౌళిక వసతులు కల్పించాలని, గ్రావెల్, కంకరు వేయించి బస్ కాంప్లెక్స్ ఆవరణలో పారిశుధ్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## మూలంకలో కాలువ పూడికతీత పనులు



**పోలవరం, జూలై 8(తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం మండలం మూలలంకలో కడెమ్మ అవుట్ ఫాల్స్ స్లూయిస్ లో కాలువ పూడిక, గట్టు డంపింగ్ పనులు చేపడుతున్నట్లు కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో తీసిన మట్టిని మూలంకలో డంపింగ్ చేయడం వల్ల కాలవపూడికుపోయి నీరు నిలిచిపోయిందని, వర్షపు నీరు, కాలవ నుండి, చెరువుల నుండి వచ్చే నీరు కడెమ్మ అవుట్ ఫాల్స్ స్లూయిస్ లోకి వెళ్లక నీరు నిలిచిపోవడంతో పంటచేలు మునిగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పాదం ప్రసాద్ తెలిపారు. మూలంక రైతులు పడుతున్న ఇబ్బందులను రైతులతో కలిసి ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ కి తెలియజేయగా ఆయన ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్ట్ మెగా కంపెనీ సహాయ సహకారాలతో కాలువ పూడిక తీత పనులు, గట్టు డంపింగ్ పనులను చేపట్టినట్లు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ తెలిపారు.

## సౌర విద్యుత్ వినియోగం, మిగులు ఆదాయానికి మార్గం

### -టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం, జూలై 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):** పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌర విద్యుత్తు ద్వారా కలిగే సబ్సిడీ సదుపాయాలు, రుణాలు రాయతీలు, మిగులు విద్యుత్ అమ్మడం ద్వారా వచ్చే రాబడి గురించి ఆయన వివరించారు. విద్యుత్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలు సౌర విద్యుత్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఎడిఈ, అయిదు మండలాల ఎలక్ట్రికల్ ఎఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**అంబాజీపేట, జూలై8 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** దివంగత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా బస్సు స్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి నియోజకవర్గ వైస్సార్సీపీ కో కన్వీనర్ గన్నవరపు శ్రీనివాసరావు తో పాటు మండల వైస్సార్సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మరియు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ ఉచిత విద్య జల యజ్ఞ ప్రదాత, ఆరోగ్య శ్రీ సృష్టికర్త పేదల పెన్నిధి, మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ శేఖర్ రెడ్డి అని కొనియాడారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పాముల రాజేశ్వరి దేవి, జడ్పీటిసి బూడిద వరలక్ష్మి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరావు, పి.కే రావు, ఎం.ఎం శెట్టి, కొర్లపాటి కోటబాబు, మైలే అందరావు, సుదాబత్తుల రాము, దొమ్మేటి సత్యమోహన్, వాసంశెట్టి పెదబాబు, ఉందుర్తి నాగబాబు, చింతపల్లి వెంకటేశ్వరావు, జలేం శ్రీను,కోట బేబి రాణి, బీర సురేష్, వదలి కృష్ణమూర్తి, ముత్తాబత్తుల ప్రశాంత్, నెల్లి ఏడుకొండలు, కాంద్రేకుల గోపి, గొసంగి కుమారస్వామి, మట్టపర్తి బాలాజీ, గోసంగి సత్యనారాయణ, దంగేటి సూర్యనారాయణ, చింతా రాజేంద్ర, అందే మూర్తి, పితాని వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సిగరెట్ షాపుల్లో పోలీసులు స్పెషల్ డ్రైవ్



**చింతలపూడి, జూలై 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):** నిషేధిత ప్రాంతాలలో నిషేధిత సిగరెట్లు పాన్ పరాగ్ గుట్కా జర్ధ మామ వంటి వాటి అమ్మకాలు కొనసాగించడం చట్టరీత్యా నేరమని చింతలపూడి సీఐ క్రాంతికుమార్, ఎస్సై సతీష్ కుమార్ అన్నారు. చింతలపూడిలో మంగళవారం పోలీసులు సిగరెట్ షాపుల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.నిషేధిత ప్రాంతాలలో సిగరెట్ల అమ్మకాలు జరిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చింతలపూడి లో పాత బస్టాండ్, ఫైర్ స్టేషన్ సమీపంలోని పలు సిగరెట్ల దుకాణాలపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

## ఎలక్టోరల్ మేనేజ్మెంట్ శిక్షణ కార్యక్రమం



**రంపచోదవరం, జూలై8 (తెలుగు రాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా 53-రంపచోడవరం(ఎస్.టి) శాసనసభ నియోజకవర్గంలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ (ఎలక్టోరల్ మేనేజ్మెంట్) పై శిక్షణా కార్యక్రమం కొనసాగుతోంది.ఈ శిక్షణ కార్యక్రమం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ కల్పశ్రీ పర్యవేక్షణలో నిర్వహించబడుతోంది.ఈ శిక్షణ భారత ఎన్నికల సంఘంకు అనుబంధ సంస్థ అయిన ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించబడుతోంది.జూలై 8న జరిగిన శిక్షణా కార్యక్రమం నాలుగో రోజు బ్యాచ్ నెం:4గా కొనసాగింది.ఇందులో 50 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ప్రతి రోజూ 50 మంది చొప్పున, మొత్తం 9 బ్యాచ్‌లుగా శిక్షణను కొనసాగిస్తున్నారు. మొత్తం 399 బుత్ లెవల్ ఆఫీసర్లు కోసం ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీలర్ సునీత, మాస్టర్ ట్రైనర్ సుధా ప్రకాష్ పాల్గొని మార్గనిర్దేశం చేశారు.

## టీ.నర్సాపురం మండలంలో ఎక్సైజ్ దాడులు



**చింతలపూడి, జులై 8 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని టి.నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామం లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా ధరావతు రమేశ్ కు సంబంధించిన 200 లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, ఆ వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది. టి. నరసాపురం మండలం రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన మండపాటి రాజారావు అను వ్యక్తి ని 10 మద్యం సీసాలతో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు.ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ. జె.జగ్గారావు, ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు ఇన్స్పెక్టర్ బోగేశ్వరరావు, సిబ్బంది, ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్, ఏలూరు ఎస్ఐ మొహమ్మద్ ఆరిఫ్ పాల్గొన్నారు.

## పండ్ల మొక్కల పెంపకంతోనే రైతుల అభివృద్ధి

### -కళ్యాణదుర్గం టీడీపీ సీనియర్ నాయకులు మల్లికార్జున



**కళ్యాణదుర్గం, జూలై 8 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** కళ్యాణదుర్గం మండలం గరుడాపురం పంచాయతీలో పండ్ల తోటల పెంపకం తోనే రైతుల అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున అన్నారు. శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు గరుడాపురం పంచాయతీ కృషి విజ్ఞాన కేంద్రం ఎదురుగా మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు ఆధ్వర్యంలో పండ్ల మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు మోరేపల్లి మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండ్ల మొక్కలు నాటి ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ప్రతి రైతు పంటలతో పాటు పండ్ల మొక్కలు పెంపొందించుకోవాలని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం అందరి బాధ్యత అలాగే నాయకులు కార్యకర్తలతో కలిసి మామిడి మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీ డి, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్, దుర్గ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల మీద అవగాహన సదస్సు



**కళ్యాణదుర్గం, జూలై 8 (తెలుగురాష్ట్రం విలేకరి):** కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు డ్రగ్స్, మాదకద్రవ్యాలు, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ మీద కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మాదకద్రవ్యాలకు బానిసలు కావడం వల్ల కలిగే అనార్థాలు శక్తి యాప్ వినియోగం పైన కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పట్టణ సీఐ యువరాజు, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారథి వైఎస్సార్ జయంతి వేడుకలు

**రంపచోదవరం, జూలై8(తెలుగు రాష్ట్రం విలేఖరి):**



రంపచోడవరం మండలం ముసురుమిల్లి పంచాయతీ చిన్న భారంగి గ్రామంలో వైసీపీ సీనియర్ నాయలులు పిసా ఉపాధ్యక్షులు వీక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వర్గీయ డా"వై ఎస్ రాజేశేఖర్ రెడ్డి 76 వ జయంతి కార్యక్రమంలో ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు కుంజం వంశీ పాల్గొని ముందుగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ సంక్షేమ రథ సారథి గా గుర్తింపు పొందిన గొప్ప మహనీయ నాయకులు అని కొనియాడారు. చిన్న భారంగి, బోర్నగూడెం పాఠశాల చిన్నారులకు చాక్లెట్ పంచారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ సత్యనారాయణ, మాజీ సీతాపల్లి చైర్మన్ బోబ్బా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం
దినపత్రిక

# ఘనంగా వైఎస్ఆర్ 76వ జయంతి




**రౌతులపూడి, జూలై 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన రౌతులపూడి మార్కెట్ సెంటర్ లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైయస్సార్ పార్టీ యువ నాయకులు వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ గొల్లు లక్ష్మణమూర్తి (చిన్న దివాణం)తో కలిసి రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ముందుగా పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమీలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ఎనలేని సేవలు అందించారని ఎన్నో విశిష్టమైన పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెలలో దేవుడుగా నిలిచారని కొనియాడారు. వ్యవసాయ రంగంలో ఆయన చేపట్టిన సంస్కరణలో మార్పులు రైతుల మేలుకొరకు అమ్మ ఆయన చేసిన పథకాలతో రైతు బాంధవుడుగా నిలిచారని జమీలు అన్నారు. ఆరోగ్యశ్రీ, రైతు భరోసా 108 మరియు104 వంటి ఎన్నో ప్రజా ప్రయోజనాలు చేకురే పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా జెడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పళ్ళు రొట్టెలు పంచిపెట్టారు. రాక్తులపూడి కో ఆప్షన్ నెంబర్ చింతకాయల వీర వెంకట సత్యనారాయణ, రౌతులపూడి గ్రామ ఉపసర్పంచ్ వాసిరెడ్డి భాస్కరబాబు, గొళ్ళు వెంకటరమణ, గంగవరం సర్పంచ్ సైపిరెడ్డి వెంకటరమణ, మాజీ డిసిసిబి డైరెక్టర్ పులి మధు, మల్లంపేట వైయస్సార్ పార్టీ నాయకులు పోలుపర్తి తాతాజీ, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం రాజశేఖరరెడ్డి 76వ జయంతి



**ఎటపాక, జూలై 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
తోటపల్లి గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉబ్బ సుస్మిత, వైసీపీ మండల అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు)తో పాటు వైసీపీ శ్రేణులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు దివంగత నేత రాజశేఖర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మండల అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు( పెద్దోడు), ఎంపీటీసీ గొంగిడి రామిరెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజల కోసం ఉచిత కరెంటు రైతు రుణమాఫీ ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ లాంటి సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా తోటపల్లి గ్రామం నందు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చన్నీళ్ల ప్రసాద్ కుటుంబాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు పరామర్శించి 25 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు 2000 రూపాయలు అందజేశారు. అనంతరం సేవా కార్యక్రమల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయన పేట ఎంపీటీసీ ప్రభాకర్, సర్పంచులు మోసం కన్నా, తెల్ల నవీన్ కుమార్, ఉప సర్పంచ్ తోట శశి కుమార్, గోల నరేష్, నాయకులు చల్లమని మనీ, ఎలమల రమేష్, కొప్పుల వెంకటేశ్వరరావు, అన్నం జై చంద్ర రెడ్డి, భోగాల వీరారెడ్డి, అన్నం ఏడుకొండలు రెడ్డి, ఘంటసాల రవి, ప్రభాకర్, అప్పుల రెడ్డి, మారాజు నాగేశ్వరరావు, శుక్రు నాయక్, కడియాల శేషగిరిరావు, అల్లాడి ప్రభాకర్, కుచ్చులుపాటి వెంకటేశ్వర్లు, కోడూరు నవీన్ కుమార్, ఆకుల దయాకర్, ధారా రమేష్, ములకలపల్లి విజయబాబు, కురసం రాజశేఖర్, తామరపల్లి ప్రదీప, మోట వంశి, పూజారి వెంకన్న, ఎర్రగొల్ల నరసింహారావు, సిరివెల్ కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నేత వైయస్సార్



**రౌతులపూడి, జూలై 8 (తెలుగు రాష్ట్రం విలేకరి):**
రౌతులపూడి మండలంలోని గుమ్మరేగుల గ్రామంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ కార్యకర్తలు నాయకులతో కలిసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాపర్తి రామకృష్ణ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రజా ప్రయోజనాలు చేకూరే విధంగా సంస్కరణలు చేపట్టారని పేద ప్రజల అభివృద్ధికి అనేక పథకాలు రూపొందించారన్నారు. వైయస్సార్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ బత్సుల తమ్మయ్య, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కొం కిపూడి బజ్జాలు, రాపర్తి దుర్గా మణి, యాదాల నాగేశ్వరరావు, బత్తుల బాబ్జి, సోములు, సత్తిబాబు, వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి-తోట శ్రీను



**ఎటపాక, జూలై 8 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**
నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా ఈ నెల తొమ్మిదో తారీఖున జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకులు తోట శ్రీను పిలుపు ఇచ్చారు. కార్మిక సమ్మె నుఉద్దేశించి తయారుచేసిన బుక్లెట్లను, కరపత్రాలు మండలంలో పలచోట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు తోట శ్రీను మాట్లాడుతూ దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక వర్గ హక్కులను సౌకర్యాలను కాల రాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా కార్మికులకు ప్రశ్నించే హక్కు, పోరాడే స్వేచ్ఛ ఉండవని, పని గంటల పెరిగి కార్మికులు వెట్టి చాకిరీ చేయాల్సి వస్తుందని అన్నారు. కార్మికులు ఐక్యంగా తిరుగుబాటు చేయకపోతే ఈ లేబర్ కోడ్ లు కార్మికులకు మరణ శాసనాలు అవుతాయని అన్నారు . సంఘటిత అసంఘటిత కార్మికులందరూ 9న జరిగే కార్మిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పులుసు బాలకృష్ణ, నూతలపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన వైసీపీ నేత లోకేశ్వరి



**ఎటపాక, జూలై 9(తెలుగు రాష్ట్రం విలేఖరి):**
పిచ్చుకలపాడు గ్రామ పంచాయతీలోని చదలవాడ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ మాజీ మండల మహిళా అధ్యక్షురాలు బోడ లోకేశ్వరి, వీరన్న దంపతులు ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీషాదేవి సమక్షంలో టీడీపీలో చేరారు. లోకేశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వం సంవత్సరం నుండి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కొనియాడారు. అభివృద్ధి అంటేనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, అందకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు.

# ప్రజల హితం కోసం పాటుపడ్డ వైఎస్ఆర్

**పోలవరం, జూలై8(తెలుగు రాష్ట్రం విలేకరి):**





పోలవరం పంచాయితీ కార్యాలయంలో వైఎస్సార్ 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ బుగ్గ మురళీకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. రాజశేఖర్ రెడ్డి ప్రజల హితం కోసం పాటుపడ్డ మహానాయకుడని పోలవరం మండల కన్వీనర్ బుగ్గ మురళీకృష్ణ కొనియాడారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రజా ప్రయోజనాలు చేకూరే విధంగా సంస్కరణలు చేపట్టేరని పేద ప్రజల అభివృదికి అనేక పథకాలు రూపొందించరనారు. రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వై స్ ప్రసిడెంట్ కొరసిక శ్రీనివాస్, పంచాయితీ ప్రసిడెంట్ పొడం పుష్ప, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయాలు, విద్యాలయాల సమీపంలో టొబాకో ఉత్పత్తులు విక్రయిస్తున్న 18 మంది కి జరిమానాలు



**జగ్గయ్యపేట, జూల్కె 8 (తెలుగురాష్ట్రం విలేకరి):**
విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా వివిధ దేవాలయాలు, విద్యాలయాలు, కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ల పరిధిలోని వందకు పైగా బడ్డీ కొట్లను, పాన్ షాపు లను జగ్గయ్యపేట సిఐ పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 15 బృందాలు జగ్గయ్యపేట సర్కిల్ ఎస్సైలు పర్యవేక్షణలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. దేవాలయాలు, ప్రార్ధనాలయాలు, విద్యాలయాలు, విద్యార్థుల సామూహికంగా ఉండే ప్రాంతాలలో టొబాకో ఉత్పత్తులను విక్రయించ కూడదని, నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విద్యార్థులకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమ పానం మద్యపానం చేయకూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న 18 మందిపై కేసు నమోదు చేసి జరిమానాలు విధించారు. నిషేధిత మత్తు పదార్థాలను కలిగి ఉన్న, అమ్మిన, రవాణా చేసిన నిల్వ చేసిన, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బహిరంగ ధూమ పానం, మద్యపానం చట్ట రీత్యా నేరమని సిఐ హెచ్చరించారు. సీఐ వెంట జగ్గయ్యపేట ఎస్సై రాజు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, చిల్లకల్లు ఎస్ఐ సాయి శ్రీనివాస్, వత్సవాయి ఎస్సై ఉమా మహేశ్వరరావు, పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జననేత వైయస్ జయంతి వేడుకలు



**టీ.నర్సాపురం, జూలై 8 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**
విద్యా, వైద్యాన్ని పేదలకు అందించి.... తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందడమే కాకుండా.. అపర భగీరథుడు, రైతు బంధు దివంగత మహా నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ 76వ, జయంతి సందర్భంగా బొర్రంపాలెం గ్రామంలో పెండ్యాల అభిషేక్ బాబు సారధ్యంలో ఆ మహనీయుడికి వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి,స్వల్పహారాన్ని పంచి, ఘన నివాళి అర్పించారు. జోహార్ వైఎస్సార్ నినాదాలు ఆకాశాన్ని మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పల్లా రమేష్ , కార్యదర్శి రాజబోయిన రమేష్, బత్తుల రమేష్, కొనకళ్ళ సర్వేశ్వరరావు, గుండె పాండురంగ, గొడుగు రాజు, తోట రమేష్, జక్కయ్య, పొట్టేళ్ల ఏడు కొండలు, ముత్యాల వెంకటేశ్వరావు, చిల్లర ప్రకాశరావు, గుండె గంగయ్య, సోడెం సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**రాజమహేంద్రవరం, జూలై 8 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా స్థానిక అన్నపూర్ణమ్మపేట 6వ వార్డు డీఎంహెచ్ స్కూల్ ఎదురుగా ఉన్న వాంబే గృహాల వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహమ్ వద్ద ఆయనకు 6వ వార్డు వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతాడ సురేష్ ఆధ్వర్యంలో భారీస్థాయిలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ బురిడి త్రిమూర్తులు ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జి బురిడి త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 96 వాంబే ఇళు ్ళ వచ్చాయని 96కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైస్సార్, అప్పటి ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావుల వలనే సాధ్యమయ్యిందన్నారు. వైఎస్సార్ వల్లనే 108,104 వాహనాలు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, వైట్ రేషన్ కార్డులు తదితర సేవలు ఎన్నో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఆ సమయంలో ప్రజలకు సువర్ణ యుగం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్చూరి సుబ్బారావు, ఉప్పిడి రాజు, ఓడూరి బంగారి, కింతాడ రవి, ఇంద్ర, కుమారి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి గుండె చప్పుడు వైఎస్సార్

**వి ఆర్ పురం, జులై 8 (తెలుగు రాష్టం విలేఖరి):**



ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ ఆధ్వర్యంలో వైస్సార్ 77వ జయంతి వేడుకలు రేఖపల్లి లో గల వైస్సార్ విగ్రహం వద్ద మహిళా ప్రజా ప్రతినిధులు రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, రాజుపేట సర్పంచ్ వడ్డాణపు శారదా, వడ్డీగూడెం సర్పంచ్ సోడి నర్షమ్మా... చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి, చిక్కాల బాలకృష్ణ, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య మాట్లాడుతూ... వైస్సార్ మన మధ్య లేకపోయినా ఆయన ముఖ్యమంత్రి గా వున్నపుడు పేద, బడుగు బలహీన వరఘాల వారికీ ఎన్నో పథకాలు పెట్టి బడుగు బలహీన వర్గల ప్రజలకు మేలు చేసారని,ఆరోగ్యశ్రీ, ఫీజు రియాంబర్స్ మెంట్, పోడు భూములకు పట్టాలు, ఇందిరమ్మ ఇల్లు ఇలాంటి పథకాలు ఎన్నో పెట్టి ప్రజల గుండెల్లో చిరస్తాయి గా నిలిచారాని.... వారి అకాల మరణం అనంతరం వారి తనయుడు వై యస్ జగన్మోహన్ రెడ్డి వైస్సార్సీపీ పార్టీ పెట్టి.... తక్కువ కాలం లోనే అధికారం లోకి వచ్చి తండ్రిని మించి పరిపాలన అందించ్చారాని... కొన్ని కారణాల చేత ఈ రోజు మనం అధికారం లో లేకపోవచ్చు... కానీ ఈ రోజు అధికారం లో వున్నా కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది గోరంతా అయితే వాళ్ళ నాయకులు చెప్పేది కొండంత అని వారన్నారు... ఎన్నికల ముందు ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న రోజులలో మళ్ళీ వైస్సార్సీపీ అధికారం లోకి రావటం తథ్యమని వారన్నారు.... అనంతరం రేఖపల్లి గర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి రోగులకు రొట్టెలు, అరటిపండ్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్టీ పెద్దలు చినమ్మట్టపల్లి సర్పంచ్ పిట్టరామారావు,మండల కమిటి నాయకులు ముత్యాల గౌతమ్, వడ్డాణపు చిన రాజారావు, కోటం జయరాజు, రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము, రేఖపల్లి మాజీ సర్పంచ్ బేతి నాగేశ్వరావు, రెడ్డిమల్ల శ్రీనివాస్, మామిడి బాలాజీ, చీమల కాంతారావు, మాచర్ల వెంగలరవు, మోడెమ్ నరేష్,వార్డు మెంబర్లు గూటల నవీన్, గూటల ఫణి, కొల్లుబోయన, కన్నం రాజులు,బేతి తిరుపతయ్య, యస్ సీ కాలనీ యాత్ సభ్యులు శ్రీరామగిరి, రాజుపేట, చింతరేవుపల్లి వి. ఆర్. పురం, వడ్డీగూడెం, రేఖపల్లి గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 6,6,6,6,6,6,6..

## క్రికెట్ హిస్టరీలోనే తొలిసారి..

### ఒకే ఓవర్‌లో 7 సిక్స్‌లతో రెచ్చిపోయిన టీమిండియా ప్లేయర్

**ఏ ఫార్మాట్ క్రికెట్ నిబంధనల ప్రకారం, ఒక ఓవర్‌లో 6 బంతులు ఉంటాయి. ప్రతి బంతికి ఒక సిక్స్ మాత్రమే కొట్టవచ్చు. అందువల్ల, ఒక ఓవర్‌లో గరిష్టంగా 6 సిక్స్‌లు కొట్టవచ్చు. కానీ, ఒక ఓవర్‌లో వరుసగా 7 సిక్స్‌లు కొట్టిన ఏకైక ప్రపంచ రికార్డును సృష్టించిన భారతదేశానికి చెందిన ఒక బ్యాట్స్‌మన్ ఉన్నాడని మీకు తెలుసా? ప్రపంచంలోని ఏ బ్యాట్స్‌మన్ కూడా ఒకే ఓవర్‌లో వరుసగా 7 సిక్స్‌లు కొట్టడం దాదాపు అసాధ్యం. అయితే, ఈ అద్భుతం చేయడం ద్వారా ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చరిత్ర సృష్టించాడు.**




#### ఒకే ఓవర్‌లో వరుసగా 7 సిక్సర్లు కొట్టిన డేంజరస్ బ్యాటర్..

భారత డాషింగ్ బ్యాట్స్‌మన్ రుతురాజ్ గైక్వాడ్ 2022 నవంబర్ 28న క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే ఫీట్ చేశాడు. క్రికెట్‌లో తొలిసారిగా, ఒక బ్యాట్స్‌మన్ ఒకే ఓవర్‌లో వరుసగా 7 సిక్సర్లు కొట్టాడు. దేశీయ క్రికెట్‌లో మహారాష్ట్ర తరపున ఆడుతున్న రుతురాజ్ గైక్వాడ్ విజయ్ హజారే ట్రోఫీ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఈ ప్రత్యేకమైన ప్రపంచ రికార్డును సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ 2022 నవంబర్ 28న మహారాష్ట్ర వర్సెస్ ఉత్తరప్రదేశ్ మధ్య జరిగింది.

#### క్రికెట్ చరిత్రలో తొలిసారిగా బ్రేక్ అవ్వని రికార్డు?

మహారాష్ట్ర తరపున ఆడిన, రుతురాజ్ గైక్వాడ్ ఒక ఓవర్‌లో వరుసగా 7 సిక్సర్లు కొట్టాడు. ఈ ఓవర్‌లో రుతురాజ్ గైక్వాడ్ వరుసగా 7 సిక్సర్లు కొట్టగలిగాడు. ఎందుకంటే, ఈ సమయంలో బౌలర్ కూడా నో బాల్ వేశాడు. ఈ సమయంలో, రుతురాజ్ గైక్వాడ్ ఉత్తరప్రదేశ్ ఎడమచేతి వాటం స్పిన్నర్ శివ సింగ్‌ను చీల్చాడు. శివ సింగ్ ఈ ఓవర్‌లో మొత్తం 7 బంతులు బౌలింగ్ చేశాడు. అందులో 1 నో బాల్ కూడా ఉంది. ఈ 7 బంతుల్లో రుతురాజ్ గైక్వాడ్ వరుసగా 7 సిక్సర్లు బాదాడు. శివ సింగ్ వేసిన ఈ ఓవర్‌లో రుతురాజ్ గైక్వాడ్ మొత్తం 43 పరుగులు చేశాడు.

#### 159 బంతుల్లో 220 పరుగులతో అజేయంగా నిలిచిన రుతురాజ్..

ఉత్తరప్రదేశ్‌తో జరిగిన ఈ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ 159 బంతుల్లో 220 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ కాలంలో రుతురాజ్ గైక్వాడ్ బ్యాట్‌లో 10 ఫోర్లు, 16 సిక్సర్లు ఉన్నాయి. రుతురాజ్ గైక్వాడ్ భారతదేశం తరపున 6 వన్డేలు, 23 టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. రుతురాజ్ గైక్వాడ్ వన్డేల్లో 115 పరుగులు, టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 633 పరుగులు చేశాడు. రుతురాజ్ గైక్వాడ్ ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. రుతురాజ్ గైక్వాడ్ 71 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 2502 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 20 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# విరాట్ కోహ్లీ లండన్ అడ్రస్ ఇదే..

## పొరపాటున సీక్రెట్ చెప్పేసిన మాజీ ప్లేయర్.. ఎక్కడంటే?





**విరాట్ కోహ్లీ తన టెస్ట్ కెరీర్ కు వీడ్కోలు పలికిన తర్వాత బహిరంగంగా కనిపించడం లేదు. అయితే, అతను భారత జట్టు ప్రదర్శనను నిశితంగా గమనిస్తున్నారని, ఇటీవల ఇంగ్లాండ్‌పై భారత్ విజయం సాధించిన తర్వాత శుభ్‌మన్ గిల్ ఆటతీరును ప్రశంసిస్తూ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే.**

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ తన టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, తన కుటుంబంతో కలిసి లండన్‌లో ఉంటున్నారనే వార్తలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, అతని లండన్ చిరునామా ఎక్కడ ఉందనే విషయంపై అభిమానులలో ఉత్సుకత నెలకొంది. తాజాగా, ఒక మాజీ ఇంగ్లాండ్ క్రికెటర్ చేసిన వ్యాఖ్యలు ఈ విషయంపై మరింత చర్చకు దారితీశాయి.

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన రెండవ టెస్ట్ మ్యాచ్ అనంతరం, కామెంటరీ చేస్తున్న మాజీ ఇంగ్లాండ్ బ్యాటర్ జొనాథన్ ట్రోట్ విరాట్ కోహ్లీ లండన్ అడ్రెస్ గురించి ఒక కీలకమైన సూచన చేశారు. కోహ్లీ లండన్‌లోని “సెయింట్ జాన్స్ వుడ్” లేదా దానికి సమీపంలో నివసిస్తున్నాడని ట్రోట్ అనుకోకుండా వెల్లడించాడు. “అతను సెయింట్ జాన్స్ వుడ్ లో లేదా సమీపంలో నివసించడం లేదా? అతను తిరిగి రావడం సాధ్యం కాదా?” అని ట్రోట్ వ్యాఖ్యానించారు.

గతంలో, కొన్ని మీడియా నివేదికలు కోహ్లీ లండన్‌లోని “నాటింగ్ హిల్” లో నివసిస్తున్నారని సూచించాయి. అయితే, ట్రోట్ చేసిన వ్యాఖ్యలు సెయింట్ జాన్స్ వుడ్ గురించి ప్రస్తావించడంతో, అతని అసలు నివాసంపై కొత్త ఊహాగానాలు మొదలయ్యాయి. నాటింగ్ హిల్ నుంచి సెయింట్ జాన్స్ వుడ్ సుమారు 2.5 మైళ్ల దూరంలోనే ఉంది కాబట్టి, ట్రోట్ చేసిన సూచన నిజమయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి.

విరాట్ కోహ్లీ, తన భార్య అనుష్క శర్మ, పిల్లలు వామిక, అకాయ్ లతో కలిసి లండన్‌లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. ముఖ్యంగా, వారి రెండో సంతానం అకాయ్ లండన్‌లోనే జన్మించాడు. క్రికెట్ మ్యాచ్‌లు లేనప్పుడు కోహ్లీ ఎక్కువగా లండన్‌లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం, విరాట్ కోహ్లీ తన లండన్ ఇంట్లో శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ వంటి భారత ఆటగాళ్లకు ఆతిథ్యం ఇచ్చారని కూడా వార్తలు వచ్చాయి.

కాగా, విరాట్ కోహ్లీ తన టెస్ట్ కెరీర్ కు వీడ్కోలు పలికిన తర్వాత బహిరంగంగా కనిపించడం లేదు. అయితే, అతను భారత జట్టు ప్రదర్శనను నిశితంగా గమనిస్తున్నారని, ఇటీవల ఇంగ్లాండ్‌పై భారత్ విజయం సాధించిన తర్వాత శుభ్‌మన్ గిల్ ఆటతీరును ప్రశంసిస్తూ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే.

జొనాథన్ ట్రోట్ చేసిన ఈ వ్యాఖ్యలు విరాట్ కోహ్లీ అభిమానులకు ఆసక్తిని రేకెత్తించాయి. అతని లండన్ చిరునామాపై మరింత స్పష్టత లేనప్పటికీ, కింగ్ కోహ్లీ లండన్ లోని సెయింట్ జాన్స్ వుడ్ ప్రాంతంలో స్థిరపడ్డాడని ప్రస్తుతానికి ఒక బలమైన సూచన అయితే ఉంది.

# వారణాసిలోనే ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ హీరో మ్యారేజ్.. ఎప్పుడంటే?

**ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో ఆకాష్ దీప్ అద్భుత ప్రదర్శన చేయడం, 10 వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించడం భారత క్రికెట్‌కు గర్వకారణం. ఈ విజయం తన అక్క ముఖంలో సంతోషం చూడటానికే ఆడానని ఆకాష్ దీప్ భావోద్వేగంగా చెప్పడం అందరి హృదయాలను కదిలించింది.**



క్రికెట్ యువ సంచలనం, ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో 10 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేసి అందరి దృష్టిని ఆకర్షించిన ఆకాష్ దీప్ వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఆసక్తికర వివరాలు బయటపడ్డాయి. ఆకాష్ దీప్ వివాహం త్వరలో వారణాసిలో జరగనుందని అతని అక్క అఖండ్ జ్యోతి సింగ్ వెల్లడించినట్లు సమాచారం.

తాజాగా ఇంగ్లాండ్‌పై సాధించిన చిరస్మరణీయ విజయాన్ని తన క్యాన్సర్‌తో పోరాడుతున్న అక్కకు అంకితం ఇస్తున్నట్లు ఆకాష్ దీప్ భావోద్వేగంతో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రకటన తర్వాత ఆకాష్ దీప్ కుటుంబ నేపథ్యం, అతని అక్క అఖండ్ జ్యోతి సింగ్ (జ్యోతి సింగ్) గురించి అభిమానులు తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగింది. ఈ నేపథ్యంలో జ్యోతి సింగ్ పలు మీడియా సంస్థలతో మాట్లాడుతూ ఆకాష్ దీప్ గురించి, వారి కుటుంబం గురించి అనేక విషయాలు పంచుకున్నారు.

ఆకాష్ దీప్ వివాహం గురించి జ్యోతి సింగ్ స్వయంగా వెల్లడించినట్లుగా ప్రస్తుత సమాచారం లేదు. అయితే, ఆకాష్ దీప్ తన కుటుంబానికి ఎంత విలువ ఇస్తాడో, తన అక్క పట్ల ఎంత ప్రేమతో ఉంటాడో ఆమె చెప్పిన మాటలు స్పష్టం చేస్తున్నాయి. తండ్రి, అన్నయ్య మరణం తర్వాత ఆకాష్ కుటుంబాన్ని అన్నీ తానై చూసుకుంటున్నారని, ఇలాంటి తమ్ముడు దొరకడం చాలా అరుదని జ్యోతి సింగ్ పేర్కొన్నారు. రెండు నెలల క్రితమే తనకు క్యాన్సర్ ఉన్నట్లు తెలిసిందని, ఐపీఎల్ సమయంలోనే తన చికిత్స ప్రారంభమైందని ఆమె తెలిపారు. ఆకాష్ ఎంత బిజీగా ఉన్నా, తనను ఆసుపత్రిలో కలవడానికి వచ్చేవారని, ప్రతి మ్యాచ్‌కు ముందు తల్లి దీవెనలు తీసుకుంటారని జ్యోతి సింగ్ చెప్పారు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో ఆకాష్ దీప్ అద్భుత ప్రదర్శన చేయడం, 10 వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించడం భారత క్రికెట్‌కు గర్వకారణం. ఈ విజయం తన అక్క ముఖంలో సంతోషం చూడటానికే ఆడానని ఆకాష్ దీప్ భావోద్వేగంగా చెప్పడం అందరి హృదయాలను కదిలించింది. తన ఆరోగ్యం గురించి ఆకాష్ బహిరంగంగా చెబుతాడని తాను ఊహించలేదని జ్యోతి సింగ్ తెలిపారు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆకాష్ దీప్‌తో వీడియో కాల్‌లో మాట్లాడగా, భావోద్వేగాన్ని ఆపుకోలేక ఏడ్చేశానని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఆకాష్ దీప్ వివాహ తేదీ, వధువు వివరాలు అధికారికంగా వెల్లడి కాలేదు. అయితే, జ్యోతి సింగ్ వెల్లడించిన వివరాలు ఆకాష్ దీప్ వ్యక్తిగత జీవితంలోని అంకితభావం, కుటుంబ ప్రేమను తెలియజేస్తున్నాయి. ఆకాష్ దీప్ తన క్రికెట్ కెరీర్‌లో మరింత ఎత్తుకు ఎదగాలని, తన కుటుంబానికి, దేశానికి మరింత కీర్తిని తీసుకురావాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# ‘శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు’

ఇంగ్లాండ్‌లో పర్యటిస్తున్న టీమ్‌ఇండియా అయిదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఇందులోభాగంగా ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ముగిశాయి. మొదటి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ అయిదు వికెట్ల తేడాతో గెలిస్తే, రెండో మ్యాచ్‌లో భారత జట్టు 336 పరుగుల తేడాతో రికార్డు విజయం సాధించింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ టీమ్‌ఇండియా నూతన టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాణించాడు. ముఖ్యంగా రెండో టెస్ట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో ద్విశతకం (269) బాదిన గిల్, రెండో ఇన్నింగ్స్‌లోనూ భారీ శతకం (161) సాధించాడు. ఈ నేపథ్యంలో భారత జట్టు సారథిపై.. ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ మార్క్ బుచర్ ప్రశంసల వర్షం కురిపించాడు.




శుభ్‌మన్ గిల్.. బ్యాటింగ్ ఆర్డర్‌లో విరాట్‌కోహ్లీ, సచిన్ తెందుల్కర్ స్థానాన్ని భర్తీ చేశాడని, నాలుగో స్థానంలో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడని బుచర్ కొనియాడాడు. ‘టీమ్‌ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరించడమంటే సాదాసీదా విషయం కాదు. విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లోనూ గిల్ అద్భుతంగా రాణిస్తున్నాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో.. విరాట్ కోహ్లీ స్థానాన్ని చాలా తేలికగా భర్తీ చేశాడు. నాలుగో స్థానంలో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. మంచినీళ్ల ప్రాయంలా పరుగుల వరద పారిస్తున్నాడు. టెక్నికల్‌గా కూడా గిల్ బ్యాటింగ్ బాగుంది. ఈ సిరీస్‌లో చక్కగా రాణిస్తున్నాడు. ఇప్పటికే దాదాపు 600 వరకు పరుగులు రాబట్టాడు’ అని బుచర్ విశ్లేషించాడు. అలాగే కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ గురించి కూడా అతడు మాట్లాడాడు. ‘టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ జోడీ చక్కగా ఓపెనింగ్ చేస్తోంది. వీరిద్దరూ వేగంగా పరుగులు సాధిస్తున్నారు. షార్ట్ బాల్స్ విషయంలో మాత్రం జైస్వాల్ కాస్త ఇబ్బందిపడుతున్నాడు. అతడు ఆ ఒక్క లోపాన్ని సరిచేసుకుంటే సరిపోతుంది’ అని మార్క్ బుచర్ సూచించాడు.

# వింబుల్డన్‌లో మెరిసిన కోహ్లీ, అనుష్క.. ఎవరికి మద్దతుగానో తెలుసా?

**క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న విరాట్ కోహ్లీ, బాలీవుడ్ స్టార్ అనుష్క శర్మ దంపతులు ఇప్పుడు టెన్నిస్ అభిమానులను కూడా ఆకట్టుకుంటున్నారు. ఇటీవల లండన్‌లోని వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ 1 టెన్నిస్ ప్లేయర్ నోవాక్ జొకోవిచ్ ఆడిన మ్యాచ్‌ను వీక్షించడానికి వారు హాజరయ్యారు. జొకోవిచ్‌కి మద్దతుగా రాయల్ బాక్స్‌లో కూర్చున్న విరుష్క దంపతుల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.**

వింబుల్డన్ 2025లో భాగంగా జరిగిన రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో నోవాక్ జొకోవిచ్ ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్‌తో తలపడ్డాడు. ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. జొకోవిచ్ మొదటి సెట్‌ను 1-6తో కోల్పోయినప్పటికీ, ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుని తదుపరి మూడు సెట్లను 6-4, 6-4, 6-4తో గెలిచి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. ఈ అద్భుతమైన విజయాన్ని విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ ఎంతో ఉత్సాహంగా వీక్షించారు.




విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వారి స్టైలిష్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కోహ్లీ టాన్ బ్రౌన్ బ్లేజర్, తెల్ల షర్ట్, నమూనా గ్రే టైతో డ్యాపర్‌గా కనిపించాడు. అనుష్క శర్మ తెల్లటి బ్లేజర్‌తో, సింపుల్ మేకప్‌తో ఎలిగెంట్‌గా మెరిసింది. వారిద్దరూ వింబుల్డన్ వాతావరణానికి తగ్గట్టుగా సాంప్రదాయ దుస్తులలో వచ్చి అందరి ప్రశంసలు పొందారు.

జొకోవిచ్ విజయం పట్ల విరాట్ కోహ్లీ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ కూడా పెట్టాడు. “ఎంత అద్భుతమైన మ్యాచ్. గ్లాడియేటర్‌కు ఎప్పటిలాగే ఇది సులభమైన పని” అని జొకోవిచ్‌ను ఉద్దేశించి రాశాడు. ఈ వ్యాఖ్యలు జొకోవిచ్‌తో కోహ్లీకి ఉన్న స్నేహబంధాన్ని, అతని ఆట పట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేస్తున్నాయి.

కాగా, విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వింబుల్డన్‌కు రావడం ఇదే మొదటిసారి కాదు. పదేళ్ల క్రితం 2015లో కూడా ఈ జంట ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను వీక్షించారు. అప్పటి, ఇప్పటి ఫోటోలను పోలుస్తూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి లండన్‌లో ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వింబుల్డన్ పర్యటన కూడా అందులో భాగమే.

క్రికెట్, బాలీవుడ్ రంగాలకు చెందిన ఈ ప్రముఖ జంట వింబుల్డన్‌లో సందడి చేయడంతో, టెన్నిస్ ప్రపంచంలో కూడా వీరు హాట్ టాపిక్‌గా మారారు. వారి అభిమాన క్రీడాకారుడికి మద్దతు ఇవ్వడానికి వారు చూపిన ఆసక్తి, వారి స్టైలిష్ లుక్‌లు ఎందరినో ఆకట్టుకున్నాయి.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## నయన్ కు చంద్రముఖి మేకర్స్ షాక్..
# రూ.5 కోట్లు చెల్లించాలని నోటీసులు



స్టార్ హీరోయిన్ నయనతార నిజ జీవితం ఆధారంగా ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్.. నయనతార: బియాండ్ ది డ్రీమ్స్ డాక్యుమెంటరీ రూపొందించిన విషయం తెలిసిందే. 2024 నవంబర్ 18వ తేదీ నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఇప్పుడు ఆ డాక్యుమెంటరీతో నయనతార మరోసారి వివాదంలో చిక్కుకున్నారు.ఇప్పటికే కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్.. డాక్యుమెంటరీపై కోర్టును ఆశ్రయించారు. తన పర్మిషన్ తీసుకోకుండా నానుమ్ రౌడీ దాన్ ఫుటేజ్ ను ఉపయోగించారని లీగల్ నోటీసులు పంపించారు. మూడు సెకన్ల క్లిప్ కోసం రూ.10 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ సినిమాను ఆయనే నిర్మించారు. ఆ కేసు విచారణలో ఉంది.ఇప్పుడు డాక్యుమెంటరీలో రజినీకాంత్ తో నయన్ కలిసి నటించిన చంద్రముఖి మూవీ సీన్స్ ఉండగా. ఆ సినిమా మేకర్స్ స్పందించారు. తమ అనుమతులు లేకుండా సీన్స్ యాడ్ చేశారని తెలిపారు. వాటిని తొలగించాలని ఇప్పటికే నోటీసులు పంపినా స్పందించలేదట. దీంతో మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు.చంద్రముఖి సినిమాలోని కొన్ని సన్నివేశాలను అనుమతి లేకుండా ఉపయోగించారని ఆ మూవీ కాపీరైట్ పొందిన ఏబీ ఇంటర్నేషనల్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేసింది. రూ.5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. దీంతో ఆ పిటిషన్ ను మద్రాసు హైకోర్టు విచారించింది. రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. డాక్యుమెంటరీ విడుదల చేసిన తర్వాత ఎంత ఆదాయం వచ్చిందో చెప్పాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.కాగా, నయన్ అప్ కమింగ్ ప్రాజెక్టుల విషయానికొస్తే.. ఇప్పుడు అమ్మడు భారీ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. స్టార్ హీరో యష్ టాక్సిక్ మూవీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే ఆ సినిమా షఉటింగ్ శరవేగంగా జరుగుతోంది. మోహన్ లాల్ లీడ్ రోల్ నటిస్తున్న పేట్రియాట్ లో కనిపించనున్నారు.రక్కాయి, మూకుతి అమ్మన్ 2, డియర్ స్టూడెంట్స్ ప్రాజెక్టుల్లో యాక్ట్ చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి- అనిల్ రావిపూడి కాంబినేషన్ లో రూపొందుతున్న మెగా 157లో కూడా భాగమయ్యారు. ఇప్పటికే ఆ మూవీ చిత్రీకరణ జెట్ స్పీడ్ లో జరుగుతోంది. మరి అప్ కమింగ్ మూవీస్ తో నయన్ ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.

# ఘట్టమనేని హీరో కోసం హీరోయిన్ వేట



ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి ఇప్పుడు మరో వారసుడు ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సూపర్ స్టార్ కృష్ణ కొడుకు రమేష్ బాబు వారసుడు, మహేష్ బాబు అన్న కొడుకు జయకృష్ణ టాలీవుడ్ లోకి అడుగు పెట్టడానికి రెడీ అవుతున్నాడు. అంటే ఇప్పుడు జయకృష్ణ, ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి వస్తున్న మూడో జెనరేషన్ హీరో. ఇప్పటికే ఆ ఫ్యామిలీ నుంచి కృష్ణ ఫస్ట్ జెనరేషన్ లో రాగా ఆ తర్వాత మహేష్ బాబు వచ్చారు. ఇప్పుడు జయకృష్ణ వెండితెర అరంగేట్రానికి రెడీ అవుతున్నాడు.అయితే ఈ ఘట్టమనేని వారసుడిని లాంచ్ చేసే బాధ్యతల్ని ఆర్ఎక్స్100, మహా సముద్రం, మంగళవారం ఫేమ్ అజయ్ భూపతి తీసుకున్నట్టు తెలుస్తోంది. కాగా జయ కృష్ణ గత కొన్నేళ్లుగా యాక్టింగ్ తో పాటూ అన్ని కళల లోనూ ట్రైనింగ్ తీసుకున్నాడని, మొదటి సినిమాతోనే ఆడియన్స్ ను ఆకట్టుకోవాలని జయ కృష్ణ అన్ని విధాలుగా కష్టపడుతున్నాడట.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతుండగా, సెప్టెంబర్ లో షఉటింగ్ ను మొదలుపెట్టాలని చూస్తున్నారట. ఈ సినిమాలో జయ కృష్ణ పక్కన ఓ కొత్త తెలుగు అమ్మాయిని హీరోయిన్ గా తీసుకోవాలని చిత్ర యూనిట్ వెతుకుతున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాను టాలీవుడ్ లోని మూడు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు నిర్మించనున్నట్టు సమాచారం.పద్మాలయ స్టూడియోస్, వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్స్ సంయుక్తంగా జయ కృష్ణ డెబ్యూ సినిమాను నిర్మించనున్నాయి. అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించే అవకాశముంది. పడి పడి లేచే మనసు, రానా నాయుడు ఫేమ్ జయకృష్ణ గుమ్మడి ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్ బాధ్యతల్ని తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఈ మూవీని ఆగస్టులో స్టార్ట్ చేసి సెప్టెంబర్ నుంచి రెగ్యులర్ షఉటింగ్ మొదలుపెట్టేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశముంది.

# స్టార్ హీరో కోసం ఖాకీ దిగుతోందా?

కోలీవుడ్ స్టార్ ధనుష్ ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. అటు తమిళ సినిమాలతో ఇటు తెలుగు సినిమాలతో వరుస విజయాలు అందుకుంటున్నాడు. ఇటీవలే 'కుబేర'తో పాన్ ఇండియా లో భారీ విజయం ఖాతాలో వేసుకున్నాడు. మరోసారి ధనుష్ ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోతాడని బిచ్చగాడి పాత్రతో ప్రూవ్ చేసాడు. నటుడి ఈ సినిమా ధనుష్ ని మరో మెట్టు పైకి ఎక్కించింది. అవకాశం వస్తేశేఖర్ కమ్ములాతో మరో సినిమా చేసే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం ధనుష్ బాలీవుడ్ లో తేరే ఇష్క్ మేలో నటిస్తున్నాడు.కోలీవుడ్ లో 'ఇడ్లీ కడై'లో నటిస్తున్నాడు. ఇది అక్టోబర్ లో రిలీజ్ అవుతుంది. తమిళ్ లో ఈ సినిమా ఒక్కటే చేస్తున్నాడు. మరి కొత్త చిత్రాల లైనప్ సంగతేంటి? అంటే తాజాగా మరో కొత్త ప్రాజెక్ట్ ఒకే చేసినట్లు తేలింది. 'ఖాకీ' ఫేం హెచ్. వినోథ్ తో ఓ సినిమాకు ఒకే చెప్పిటన్లు సమాచారం. ఇదీ వినోద్ మార్క్ యాక్షన్ ఎంటర్ టైనర్ లైన్ అట. ధనుష్ కి మాస్ ఫాలోయింగ్ తెచ్చే కంటెంట్ ఉన్న స్టోరీ అంటున్నారు. ధనుష్ ఇంకా మాస్ లో అంత స్ట్రాంగ్ ఫాలోయింగ్ లేదు. క్లాసిక్ స్టోరీలతోనే ప్రేక్షకులను అలరించాడు.అతడి కటౌట్ కి తగ్గ సినిమాలే చేసాడు. కానీ ఇప్పుడా బోర్డర్ దాటి కథలను ఎంచుకుంటున్నాడని వినోద్ ప్రాజెక్ట్ తో అర్ధమవుతుంది. వినోద్ యాక్షన్ చిత్రాలకు పెట్టింది పేరు. ఖాకీ, వలిమై లాంటి యాక్షన్ ఎంటర్ టైనర్లతో తనకంటూ ఓ ఇమేజ్ ఉంది. అలాంటి స్టార్ తో ధనుష్ కలవడం విశేషం. ప్రస్తుతం వినోద్ దళపతి విజయ్ హీరోగా 'జన నాయగన్ ' అనే పొలిటిక్ బ్యాక్ డ్రాప్ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. వినోద్ శైలికి భిన్నమైన సినిమా. విజయ్ రాజకీయ జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని చేస్తోన్న చిత్రం.ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 'జన నాయగన్' రిలీజ్ అనంతరమే ధనుష్ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని సమాచారం. ఈ సినిమాకి సామ్ సి ఎస్ సంగీతం దర్శకుడిగా కన్ఫమ్ అయ్యారు. నిర్మాణ సంస్థ వివరాలు ఇంకా బయటకు రాలేదు. మరి ఈ చిత్రాన్ని తమిళ్ లోనే చేస్తారా? తెలుగు- తమళ్ లో రెండు భాషల్లోనూ తెరకెక్కిస్తారా? అన్నది తెలియాలి.





# వీరమల్లు సెకెండ్ డైరెక్టర్ ఆప్షన్ ఆయనదే!




పవన్ కళ్యాణ్ కథానాయకుడి హరిహరవీరమల్లు చిత్రం క్రిష్ దర్శకత్వంలో మొదలైన సంగతి తెలిసిందే. చాలా భాగం క్రిష్ ఆధ్వర్యంలోనే షఉటింగ్ జరిగింది. అయితే అనూహ్యంగా క్రిష్ ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ అ య్యారు. అప్పటికే పవన్ కళ్యాణ్ వీరమల్లు షఉటింగ్ కి సరిగ్గా హాజరు కావకపోవడంతో డిలే అవుతుంది. ఈ కారణంగా టీమ్ అంతా ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చూసి చూసి విసిగిపోయిన క్రిష్ ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. అనంతరం చిత్ర నిర్మాత ఏ. ఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ ఆ స్థానం లోకి వచ్చారు.దర్శకుడిగా తనకున్న అనుభవంతో వీరమల్లు బాధ్యతలు జ్యోతికృష్ణ తీసుకున్నాడు. అయితే జ్యోతికృష్ణ ఎంట్రీ వెనుక ఉన్నది పవన్ కళ్యాణ్ అన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా రత్నం రివీల్ చేసారు. క్రిష్ వెళ్లిపోయిన తర్వాత ఆ బాధ్యతలు జ్యోతికృష్ణకు అప్పగించమని పవన్ కళ్యాణ్ సూచించారుట. దీంతో ఆయన మాటకు కట్టుబడి జ్యోతికృష్ణ సీన్ లోకి వచ్చారు. ఈజానర్లో సినిమాలు చేసిన అనుభవం జ్యోతికృష్ణకు లేదు. ఇంతవరకూ ఆయన లవ్ స్టోరీలు..ఓ రెండు కమర్షి యల్ చిత్రాలు మాత్రమే చేసారు.చరిత్రలను తెరకెక్కించిన అనుభవం ఆయనకు లేదు. అయినా పవన్ జ్యోతికృష్ణ మీద ఉన్న నమ్మకంతో తెరపైకి తెచ్చారు. మరి పవన్ నమ్మకాన్ని జ్యోతికృష్ణ ఎంత వరకూ నిలబెడతారో చూడాలి. ఇక్కడ పవన్ కు కూడా మరో ఆప్షన్ లేదు. టాలీవుడ్ లో రాజమౌళి లాంటి డైరెక్టర్ ఉన్నా? మధ్యలో ప్రాజెక్ట్ లు టేకప్ చేసే దర్శకుడు కాదు. మిగతా డైరెక్టర్ ఎవరికీ చరిత్రల్ని తీసిన అనుభవం లేదు.ఇవన్నీ ఆలోచించుకునే జ్యోతికృష్ణ అయితే తనకు అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని దించి నట్లు తెలుస్తోంది. జ్యోతికృష్ణ కూడా రూల్స్ రంజన్ తర్వాత ఖాళీగానే ఉంటున్నాడు. కొత్త అవకాశాలేవి రాలేదు. అదే సమయంలో పవన్ నుంచి పిలుపు రావడంతో వీరమల్లు దర్శకుడిగా మారారు. మరి ఈసినిమా దర్శకుల జాబితాలో క్రిష్ పేరు వేస్తారా? లేదా? అన్నది చూడాలి.

## ఫొటో క్లిక్




TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339